**232**

**III**

**Total No. of Questions – 21**
**Total No. of Printed Pages – 2**

Regd. No.

## Part – III
## ZOOLOGY, Paper-II
### (Telugu Version)

***Time : 3 Hours ]*** ***[ Max. Marks : 60***

**గమనిక :** ఈ క్రింద ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.

(1) విభాగము – 'A' లోని అన్ని ప్రశ్నలకు, విభాగం – 'B' లోని **ఆరు** ప్రశ్నలకు, విభాగం – 'C' లోని **రెండు** ప్రశ్నలకు సమాధానములు వ్రాయవలెను.

(2) విభాగము – 'A' లోని ప్రశ్నల సంఖ్య **1** నుండి **10** వరకు ప్రశ్నలు "అతి స్వల్ప" సమాధాన ప్రశ్నలు. వీటికి సమాధానములు **5** పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు రెండు మార్కులు. ఈ సమాధానములు ఒకేచోట వరుస క్రమములో వ్రాయవలెను.

(3) విభాగము – 'B' లోని ప్రశ్నల సంఖ్య **11** నుండి **18** వరకు గల ప్రశ్నలు "స్వల్ప" సమాధాన ప్రశ్నలు. వీటికి సమాధానము **20** పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు నాలుగు మార్కులు.

(4) విభాగము – 'C' లోని ప్రశ్నల సంఖ్య **19** నుండి **21** వరకు "దీర్ఘ" సమాధాన ప్రశ్నలు. వీటికి సమాధానములు **60** పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు ఎనిమిది మార్కులు.

(5) విభాగము – 'B' మరియు విభాగము – 'C' ల లోని ప్రశ్నలకు అవసరమైన చోట పటములు గీసి, భాగములు పేర్కొనవలెను.

### విభాగము – A $\qquad$ 10 × 2 = 20

**సూచన :** ఈ క్రింది అన్ని ప్రశ్నలకు **5** పంక్తులలో సమాధానాలు వ్రాయండి.

1. క్లోరైడ్ విస్తాపం అంటే ఏమిటి ?

2. రెనిన్, రెన్నిన్ ఎన్‌జైమ్‌ల మధ్య తేడా ఏమిటి ?

3. రెండు కపాల సూదనాల పేర్లు తెలిపి, అవి ఉండే ప్రదేశాలను పేర్కొనండి.

4. త్రయా వ్యవస్థ (Triad System) అంటే ఏమిటి ?

5. అక్రోమెగాలీ అంటే ఏమిటి ? ఈ అవస్థితిని కలుగజేసే హార్మోన్ పేరు రాయండి.

6. ఎరిత్రో పోయిటిస్ అంటే ఏమిటి ? దీని విధి ఏమిటి ?

7. మానవ శుక్రోత్పాదక నాళికలలోని సెర్టోలి కణాల, లీడిగ్ కణాల విధులేమిటి ?

8. క్షోరోత్పాదక రుతుస్రావ నిరోధక పద్ధతివల్ల కలిగే లాభాలను పేర్కొనండి.

9. హైపోఫైజేషన్ అనే పదాన్ని వివరించండి.

10. ఎలక్ట్రోకార్డియోగ్రఫి అంటే ఏమిటి ? ECG లో సాధారణ భాగాలు ఏవి ?

## విభాగము – B $6 \times 4 = 24$

సూచన : ఈ క్రింది వానిలో ఏవైనా **ఆరు** ప్రశ్నలకు **20** పంక్తులలో సమాధానములు వ్రాయుము.

11. దంతం నిలువుకోత పటం గీసి, భాగాలను గుర్తించండి.

12. సాధారణ పరిస్థితులలో ఉచ్ఛ్వాస, నిశ్వాసాలను వివరించండి.

13. మానవుడి కంటిలోని నేత్ర పటలం (రెటీనా) గురించి వ్రాయండి.

14. B-కణాల గురించి లఘుటీక రాయండి.

15. ఎరిత్రోబ్లాస్టోసిస్ ఫిటాలిస్‌ను వివరించండి.

16. ఉత్పరివర్తన సిద్ధాంతం గురించి లఘుటీక రాయండి.

17. పారిశ్రామిక శ్యామలత్వం ఆధారంగా డార్విన్ ప్రకృతివరణ సిద్ధాంతాన్ని వివరించండి.

18. 'ఏవియన్ ఫ్లూ' గురించి సంక్షిప్తంగా చర్చించండి.

## విభాగము – C $2 \times 8 = 16$

సూచన : ఈ క్రింది వానిలో ఏవైనా **రెండు** ప్రశ్నలకు సమాధానములను **60** పంక్తులలో వ్రాయుము.

19. మానవుడి గుండె నిర్మాణాన్ని చక్కని పటాలతో వివరించండి.

20. పటం సహాయంతో మానవ స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థ గురించి వివరించండి.

21. లింగ నిర్ధారణను క్రోమోజోమ్‌ల సిద్ధాంతం ఆధారంగా వివరించండి.